# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

- మొదటి పేజి తరువాయి

ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై దృష్టి సారించనున్నట్లు ఆయన చెప్పారు.

**ఐస్పేస్ సాఫ్ట్‌వేర్‌కు భూమిపూజ**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు హాజరైన సంస్థ సీఈఓ రమేశ్ మాట్లాడుతూ... విశాఖలో తమ సంస్థ మూడు దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను తాము విశాఖ యూనిట్ ద్వారా చేపడతామని తెలిపారు.

**ఫినోమ్ డెవలప్ మెంట్ సెంటర్‌కు భూమిపూజ**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. లోకేశ్‌తోపాటు కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ కో-ఫౌండర్ హరి బైరెడ్డి మాట్లాడుతూ... విశాఖ యూనిట్‌పై రెండు దశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2,500 మంది ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. తాము అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై దృష్టిసారిస్తామని తెలిపారు.

**రహేజా మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు శంకుస్థాపన**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.3లో రహేజా సంస్థ ఐటీ స్పేస్/కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. మంత్రి వెంట కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రెసిడెంట్ రవి సి.రహేజా మాట్లాడుతూ... విశాఖలో రూ.2,172 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లు, జీసీసీ కంపెనీలకు అవసరమైన ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

**వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు భూమిపూజ**

విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ అనుబంధ సంస్థ బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రి లోకేశ్ వెంట కార్యక్రమంలో పాల్గొన్న కపిల్ గ్రూప్ చైర్మన్ వామనరావు మాట్లాడుతూ... విశాఖలో రెండు విడతలుగా రూ.1,250 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఐటీ/ఐటీఈఎస్ ఆఫీసు స్పేస్, కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ తోపాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవ్యాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# పెద్దిరెడ్డి కుటుంబం చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు

వైసీపీలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కీలకనేత. ఆయన ఒక రకంగా చెప్పాలంటే.. జగన్ తర్వాత ఆయన మాత్రమేనని అంటారంతా. ఎందుకంటే జగన్ కు అంతా తానే అయి వ్యవహరించేది కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమేనంటారు. అలాంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై ఎప్పటి నుంచో కూటమి ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచింది. ఇదివరకే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ని స్పెషల్ ఇన్విస్టిగేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. దాదాపు 70 రోజులకు పైగానే రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మిధున్ రెడ్డి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో అందరూ ఓడిపోయినా పెద్దిరెడ్డి కుటుంబం మాత్రం ఓటమి చవి చూడలేదు.

**ముగ్గురు గెలిచినా...**

పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి విజయం సాధించారు. చిత్తూరు జిల్లాలో ఈ రెండు మాత్రమే వైసీపీకి దక్కాయి. పార్లమెంటు నియోజకవర్గాల్లో వచ్చిన మూడు స్థానాల్లో ఒకటి కడప, మరొకటి అరకు, ఇంకొకటి రాజంపేట మాత్రమే. అలా పాతుకుపోయిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా వేళ్లతో సహా పెకిలించడానికి ప్రయత్నాలు మొదలయినట్లే కనిపిస్తుంది. అటవీ భూముల ఆక్రమణ విషయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్డంగా బుక్కయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటవీ భూముల చట్ట ప్రకారం శిక్షలు కూడా భారీగా పడే అవకాశాలుంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు.

**వైరం ఈ నాటిది కాదు...**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మధ్య వైరం ఈ నాటిది కాదు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఇద్దరూ చదువుకునే రోజులలో తలెత్తిన వైరం నేటికీ రాజకీయంగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూముల విషయంలో చిక్కుల్లో పడినట్లేనని అంటున్నారు. అందులోనూ ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖను పర్యవేక్షిస్తున్న పవన్ కల్యాణ్ బయటపెట్టిన వీడియోతో దాదాపు 74 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆక్రమించుకుందన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆయనకు కష్టాలు మొదలయినట్లేనని అంటున్నారు. అందుకోసమే పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చిత్తూరు జిల్లా పర్యటనకు వెళ్లినట్లు కూడా వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. హెలికాప్టర్ లో వెళ్లి వీడియోను చిత్రీకరించడం కూడా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇరికించడానికేనన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పెద్దాయన పెద్దిరెడ్డి రెడీ అవ్వాల్సిందే అన్నట్లుంది పరిస్థితి.

### విదేశాల్లోని భారత ఉద్యోగులకు గుడ్ న్యూస్...

# కేంద్రం సరికొత్త బిల్లు!

- మొదటి పేజి తరువాయి

తిరిగి స్వదేశానికి వచ్చేలా ప్రోత్సహించేందుకు 'ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ అండ్ వెల్ఫేర్) బిల్లు, 2025'ను ప్రతిపాదించింది.ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'ది డిప్లొమాట్' కథనం ప్రకారం, ఈ కొత్త బిల్లు కేవలం వలస విధానంలో మార్పు కాదు, ఆర్థిక దౌత్యంలో కార్మిక శక్తిని ఒక మూలస్తంభంగా మార్చే ప్రయత్నం. ఇప్పటివరకు అమల్లో ఉన్న 1983 నాటి పాత వలస చట్టం స్థానంలో ఈ కొత్త బిల్లు సమగ్రమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురానుంది. ఇది కేవలం విదేశీ ఉపాధిని సులభతరం చేయడమే కాకుండా, ఉద్యోగులు సురక్షితంగా తిరిగి రావడం, స్వదేశంలో వారి పునరేకీకరణకు కూడా భరోసా ఇస్తుంది.ఈ బిల్లు ద్వారా భారత ప్రభుత్వం తన కార్మికుల వలసలను కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం చేయకుండా, వారి ఉద్యోగ నిబంధనలపై ఇతర దేశాలతో చురుగ్గా చర్చలు జరుపుతోంది. 2014 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే యూరప్, ఆసియా, గల్ఫ్ ప్రాంతాల్లోని దాదాపు 20 దేశాలతో కార్మిక మొబిలిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. "అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గి కార్మికుల కొరత ఏర్పడుతుంటే, భారత్ వంటి దేశాల్లో స్థిరమైన జనాభా ఉన్నా ఉద్యోగాల కొరత ఉంది. ఈ సమస్యకు శాశ్వత వలసలు పరిష్కారం కాదు, ఎందుకంటే దీనివల్ల రాజకీయ వ్యతిరేకత వస్తోంది. అందుకే, భారత్ తన నైపుణ్యాలను ఒక నిర్ణీత కాలపరిమితితో ఎగుమతి చేసే మార్గాన్ని ఎంచుకుంది" అని ఆ కథనం విశ్లేషించింది.భారత్ అతిపెద్ద ఆస్తి 25 ఏళ్లలోపు వయసున్న 60 కోట్లకు పైగా యువత కాగా, అభివృద్ధి చెందిన దేశాలు తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ అధ్యయనం ప్రకారం, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 4.5 నుంచి 5 కోట్ల మంది కార్మికుల కొరత ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలు భారతీయ కార్మికుల కోసం చురుగ్గా ప్రయత్నిస్తున్నాయి.ఇప్పటికే భారత్ కుదుర్చుకుంటున్న ఒప్పందాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఉదాహరణకు, భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (%జజుూూ%) ప్రకారం, యూకేలో తాత్కాలికంగా పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులు అక్కడి సామాజిక భద్రతా చందాలు చెల్లించకుండా మూడేళ్లపాటు మినహాయింపు పొందారు. దీనివల్ల భారత కంపెనీలకు ఏటా సుమారు రూ.4,000 కోట్ల ఆదా అవుతుందని అంచనా.ప్రతిపాదిత కొత్త బిల్లు వివిధ దేశాల ప్రభుత్వాల మధ్య సమన్వయం పెంచడానికి, అంతర్జాతీయ వలస ఒప్పందాలను పర్యవేక్షించడానికి, డేటా ఆధారిత విధానాలను రూపొందించడానికి దోహదపడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా, విదేశాలకు వెళ్లే భారతీయుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కులను కాపాడటానికి అవసరమైన వ్యవస్థలను ఇది బలోపేతం చేయనుంది.

# పగలు డాక్టర్.. సాయంత్రం 4 తర్వాత టెర్రరిస్ట్..

ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీన్ సయీద్ పగలు వైద్యురాలిగా పనిచేస్తూ, సాయంత్రం కాగానే ఉగ్రవాద కార్యకలాపాల్లో మునిగి తేలేదని విచారణలో తేలింది. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు ఫరీదాబాద్‌లోని అల్-ఫలా మెడికల్ సైన్సెస్ కాలేజీలో తన ఉద్యోగం ముగిశాకే, తన 'అసలు పని' మొదలవుతుందని షహీన్ తరచూ చెప్పేదని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.ఎన్డీటీవీ కథనం ప్రకారం, షహీన్ ప్రవర్తన చాలా విచిత్రంగా ఉండేదని ఆమె సహోద్యోగి ఒకరు తెలిపారు. ఆమె ఎప్పుడూ తన వెంట ప్రార్థనలకు ఉపయోగించే తస్బీహ్ (జపమాల), హదీస్ పుస్తకాన్ని ఉంచుకునేదని, సంస్థ నిబంధనలను పాటించకుండా ఎవరికీ చెప్పకుండానే తరచూ బయటకు వెళ్లిపోయేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో సదరు విద్యాసంస్థ, షహీన్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది.పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (%జీవవీ%) ఉగ్రవాద సంస్థ మహిళా విభాగానికి షహీన్ హెడ్‌గా పనిచేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. లక్నో నివాసి అయిన షహీన్‌ను సోమవారం అరెస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే, ఉమర్ మహమ్మద్ అనే మరో ఉగ్రవాది ఎర్రకోట వద్ద పేలుడు పదార్థాలతో నింపిన హ్యుందాయ్ ఐ20 కారుతో ఆత్మాహుతికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. గతంలో షహీన్ కాన్పూర్ మెడికల్ కాలేజీ, కన్నౌజ్ మెడికల్ కాలేజీలలో ఫార్మాకాలజీ విభాగాధిపతిగా కూడా పనిచేసింది.ఈ కేసులో షహీన్‌కు ముందే డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్‌లను అరెస్ట్ చేయడం 'వైట్ కాలర్ టెర్రరిజం' కోణాన్ని తెరపైకి తెచ్చింది. ఉగ్రకుట్రకు ఉపయోగించిన రెండు కార్లను షహీన్ పేరు మీదే గుర్తించారు. అసాల్ట్ రైఫిల్, బుల్లెట్లు లభించిన మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారును షకీల్ వాడగా, బాంబు డెలివరీ కోసం సిద్ధం చేసిన మారుతీ బ్రెజాను షహీన్ స్వయంగా నడిపేదని అధికారులు తెలిపారు.దేశ రాజధాని సహా పలు ప్రాంతాల్లో వరుస పేలుళ్లకు ఈ ముఠా భారీ ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏకంగా 32 కార్లను సిద్ధం చేసినట్లు సమాచారం. బుధవారం మరో ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాల రవాణాకు దీన్ని వాడినట్లు ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలింది. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు సంస్థలు విచారణను ముమ్మరం చేశాయి.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ

తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రి తెలిపారు.పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్‌లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో - తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది.పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్‌కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇ-జౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది.వీటికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు- ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు.ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. తైవాన్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తయారు చేసేందుకు సిద్ధమని సీఎం వెల్లడించారు. తైవాన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఏపీలో పరిశ్రమలు, పెట్టుబడులకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ సహకారం బాగుందని తైవాన్ బృందం కొనియాడింది.

**ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ**

ఆంధ్రప్రదేశ్?లో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని %జ××% భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు.

కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రి-ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీ-ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రీయల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు-ఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

# కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు. మంత్రి తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, ఆమెపై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు. గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ నిన్న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.

### అది మా చట్టబద్ధమైన భూమి:

# పవన్‌పై మిథున్ రెడ్డి ఫైర్

- మొదటి పేజి తరువాయి

సవాల్ విసిరారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి తూర్పు కనుమల పరిధిలోని మంగళం పేటలో అటవీ భూములను ఆక్రమించారని ఆరోపిస్తూ డిప్యూటీ సీఎం పవన్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర విచారణ జరిపించాలని కూడా ఆయన కోరారు.

పవన్ కల్యాణ్ ఆరోపణలపై పెద్దిరెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారూ, గతంలో ఎర్రచందనం విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలు గుర్తున్నాయా? ఇప్పుడు హెలికాప్టర్‌లో నుంచి మీరు చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. ఆ భూమిని మేము 2000 సంవత్సరంలోనే కొనుగోలు చేశాం" అని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన

- మొదటి పేజి తరువాయి

బంగాళాఖా తంలో ఏర్పడనున్న అల్ప పీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నవంబర్ 17, 18 తేదీల్లో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం, నవంబర్ 17న ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది వేగంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాలు, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వర్షాలతో పాటు తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# విద్యా వ్యవస్థ చచ్చిపోయింది.. విద్యార్థులారా మేల్కొనండి

- మొదటి పేజి తరువాయి

ప్రకంపనలు సృష్టిస్తోంది. "విద్యార్థులారా మేల్కొండి.. ఏఐ విప్లవం ముందు విద్య చచ్చిపోయింది" అని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.ప్రస్తుత విద్యా విధానం పూర్తిగా కాలం చెల్లినదని, దానిపై పునరాలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వర్మ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేవలం జ్ఞాపకశక్తిపై ఆధారపడిన చదువులకు ఇక విలువ ఉండదని స్పష్టం చేశారు. "ఒకే ఒక్క క్లిక్‌తో లక్షల కేసులను విశ్లేషించి ఏఐ చికిత్స సూచించగలిగినప్పుడు, విద్యార్థులు పదేళ్ల పాటు విషయాలను గుర్తుపెట్టుకోవడానికి ఎందుకు సమయం వృథా చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్ తరాల విద్య పుస్తకాల్లోని సమాచారాన్ని బట్టీ పట్టడం కాదని, ఏఐ పరికరాలను సృజనాత్మకంగా ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడంలోనే ఉందని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలు, విద్యా బోర్డులు మారే వరకు ఏఐ వేచి చూడదని, మార్పును అందిపుచ్చుకోలేని వ్యవస్థలను అది చెరిపేస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాలలు సైతం తమ బోధన పద్ధతులను మార్చుకుని, పరీక్షల్లో ఏఐని ఒక సహాయక సాధనంగా అనుమతించాలని సూచించడం గమనార్హం."ఏఐ మిమ్మల్ని చంపదు, కేవలం పట్టించుకోదు" అని వ్యాఖ్యానించిన వర్మ, "ఏఐని వాడలేని వారు భవిష్యత్తులో ఏఐ చేతనే వాడబడతారు" అంటూ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ప్రస్తుతం ఆర్జీవీ చేసిన ఈ వ్యాఖ్యలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య విస్తృత చర్చకు దారి తీశాయి. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావాలనే దానిపై కొత్త ఆలోచనలకు ఈ ట్వీట్ తెరలేపింది.

### మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం

# చంద్రబాబుపై జగన్ సెటైర్లు

ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య 'క్రెడిట్' వార్ తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇరు పక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విజయవంతంగా "క్రెడిట్ చోరీ స్కీం" నడుపుతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి, తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "చంద్రబాబు గారూ.. మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు. నాటకాల రాయుడు అంటారు" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, నిర్మాణం ప్రారంభించిన ఇళ్లనే ఇప్పుడు తామే కట్టేశామంటూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జగన్ విమర్శించారు. "గత 18 నెలల్లో పేదలకు ఒక్క గజం స్థలం సేకరించలేదు, ఒక్క సెంటు స్థలం ఇవ్వలేదు, ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాల్లో, మేం శాంక్షన్ చేయించిన ఇళ్లనే పట్టుకుని 'అన్నీ మేమే కట్టేశాం' అని పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. ఈ క్రెడిట్ చోరీ హేయంగా ఉంది" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రారంభించామని చెబుతున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటి పట్టా కూడా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదని జగన్ స్పష్టం చేశారు. "ఆ ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నాయి. మరో 87,380 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు, 66,845 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నవి కూడా మా హయాంలో మొదలైనవే. ఇవి కాకుండా అక్టోబర్ 12, 2023న ఒకేరోజు 7,43,396 ఇళ్ల గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది" అని జగన్ గుర్తుచేశారు.తమ హయాంలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలిచ్చి, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేశామని జగన్ తెలిపారు. మిగిలిన 10 లక్షల ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాల్సింది పోయి, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "ఒకరి కష్టాన్ని, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, చివరికి పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవడంలో మీకు మీరే సాటి" అంటూ విమర్శించారు. తన పోస్టుకు చ%జతీవసఱజ్షశీతీదీఖఎబ% అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించి చంద్రబాబుపై తన పోరాటాన్ని సోషల్ మీడియాలో ఉద్ధృతం చేశారు.

# ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తాం

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా భూతాపం పెరిగిపోవడం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "క్లౌడ్ బరస్ట్ వంటి ఘటనలతో నగరాలు నీట మునుగుతున్నాయి. ఒకేచోట 40 సెంటీమీటర్ల వర్షపాతం కురవడం వంటి తీవ్ర పరిణామాలు గ్లోబల్ వార్మింగ్ వల్లే సంభవిస్తున్నాయి. ఈ ఉత్పాతాలను ఎదుర్కోవాలంటే మనమంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేయాలి" అని పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి రానున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్, ఈయూ మరింత సమర్థంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం భారత్ నౌకా నిర్మాణ రంగంలో వెనుకబడి ఉంది. ఈ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ముందుకు రావాలి" అని విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించారు.గ్రీన్ ఎనర్జీతో పాటు ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ ఏపీ కీలకంగా పనిచేస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రకృతి సేద్యంలో పండించిన 'అరకు కాఫీ' ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిందని గుర్తుచేశారు. మానవాళి సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

## మనోహర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు




**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్13.** బుచ్చిరెడ్డిపాలెం ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అపస్మా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో శ్రీ మనోహర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహిస్తున్నాము. బుచ్చి మండల . విద్యాశాఖ అధికారులు గౌరవ . దిలీప్ కుమార్ గౌరవ వెంకటరత్నం . అపస్మా జిల్లా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్ స్పోర్ట్స్ మీట్ బ్రోచర్ని ఈరోజు మండల విద్యా వనరుల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలు కచ్చితంగా ఉండాలి వారిలో పోటీ తత్వం ఉండాలని శరీరం దృఢంగా ఉంటేనే మనసు గట్టిగా ఉంటుంది చదువు మీద లగ్నం చేయవచ్చని చెప్పారు. క్రీడలు ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని అందిస్తాయని అపస్మా ఈ కార్యక్రమం చేస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని అపస్మా గ్రూప్ ఆఫ్ స్కూల్లో మూడు దశల్లో ఈ క్రీడలు ఉంటాయని పాఠశాల స్థాయిలో నియోజవర్గ స్థాయిలో జిల్లాస్థాయిలో ఈ పోటీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి,. నియోజకవర్గ కార్యదర్శి మల్లేశ్వర్ రెడ్డి,. బుచ్చి అధ్యక్షులు . ఆయుబ్ ఖాన్. ఇతర గౌరవ కరస్పాండెంట్స్ మిత్రులు పాల్గొన్నారు.

## లారీ దొంగ అరెస్ట్ - లారీ స్వాధీనం



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 13 :** శ్రీకాళహస్తి పట్టణంలో డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు డిఎస్పి నరసింహమూర్తి మాట్లాడుతూ తొట్టంబేడు మండలం ఈనెల 7వ తేదీ రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో, బసవయ్యపాలెం వద్ద కసాగార్డెన్ చర్చ్ పక్కన పార్కింగ్ చేసిన లారీ (నంబర్ AP03TE9833) ను, ఆ లారీ లో క్లీనర్‌గా పనిచేస్తున్న జయచంద్ర అనే వ్యక్తి, డ్రైవర్ ఇంటికి వెళ్లిన సమయంలో, కేబిన్‌లో ఉంచిన తాళాలు దొంగతనం చేసి లారీని అపహరించాడు.ఈ ఘటనపై లారీ యజమాని మధుసూదన్ నాయుడు ఇచ్చిన పిర్యాదు మేరకు, శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నం. 188/2025 u/s 303(2) బి ఎన్ ఎస్ కింద సీఐ నాగార్జున రెడ్డి కేసు నమోదు చేయడమైనది.తిరుపతి జిల్లా ఎస్ పి శ్రీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి డి ఎస్ పి శ్రీ నరసింహమూర్తి పర్యవేక్షణలో, శ్రీకాళహస్తి 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. నాగార్జున రెడ్డి తన సిబ్బందితో కలిసి దర్యాప్తు జరిపి, కన్నలి ఎస్ టీ కాలనీ, తిరుపతి%-%నాయుడుపేట బైపాస్ రోడ్డుపై నిందితుడు జయచంద్ర ను అరెస్ట్ చేసి, కేసులో చోరీ చేసిన లారీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ సీఐ నాగార్జున రెడ్డి కానిస్టేబుల్ కిషోర్ పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్. కరీం




**శ్రీ కాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 13 :** శ్రీకాళహస్తి పట్టణం మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ కరీం నూతనంగా ఎన్నుకున్నారు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు ప్రమాణస్వీకారం చేసిన కరీం ,పట్టణ మైనారిటీ అధ్యక్షుడు కరీం మాట్లాడుతూ కష్టపడ్డ వారికి సహాయం చేయడంలో గాని మంచి పదవులు ఇవ్వడంలో గానీ బొజ్జల కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని అందుకు నేనే నిదర్శనం అని ఆనంద వ్యక్తం చేశారు నాపై ఎంతో నమ్మకంతో నాకు పదవి ఇచ్చిన ఎమ్మెల్యే ,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పార్టీకి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.

## నేడే బాలల దినోత్సవం



**శ్రీకాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 13 :**ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రూరల్ మండలం ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రగతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కెవి రమణ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కులను బాలల హక్కుల కోసం నిలబడాలి ఇది మన అందరి బాధ్యత హక్కులు మరియు చట్టాలను చదువుకుని బాలల హక్కులు జ్ఞానం పెంచుకుంటేనే మనం వారి హక్కులను పర్యవేక్షించి మంచి బాల్యాన్ని అందించగలం అని ఆశాభావం వ్యక్తం చేశారు .బాలల హక్కుల కోసం పనిచేస్తున్న కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజలకు బాలల హక్కులపై సమాచారాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు, పాఠశాలలో విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులు అందజేస్తున్నామని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవులు మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వంతోపాటు కూడా పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ,బహుమతులు అందజేయడం అభినందనీయమని తెలిపారు.

# సమర్థవంతమైన నాయకులకే తిరిగి టీడీపీ పగ్గాలు!

**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 13,**

సమర్థవంతమైన నాయకులకే తిరిగి టీడీపీ పగ్గాలు అప్పగించారని పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు కొనియాడారు.నియోజకవర్గ శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులుగా సోమశేఖర్ గౌడ్,ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.అలాగే రాష్ట్ర నాయకత్వం సూచనలు మేరకు మండలానికి ఇద్దరు క్లస్టర్ ఇంచార్జిలు ఉండాలన్న నిబంధనలు మేరకు గంగవరం పంచాయతీ వి.రామాపురానికి చెందిన సీనియర్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ ప్రసాద్ నాయుడు మరియు పసుపత్తూరు పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి లు కూడా ప్రమాణస్వీకారం చేశారు.

**టీడీపీలో కష్టపడే కార్యకర్తలకే గుర్తింపు**

తెలుగుదేశం పార్టీలో కష్టపడే కార్యకర్తలకే గుర్తింపు లభిస్తుందనే నానుడి నిజమైందని, అందులో భాగంగానే గత సార్వత్రిక ఎన్నికల్లో తమ చాకచక్యంతో మండలం లోని నాయకులను,కార్యకర్తలను సంఘటితము చేసి

ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి గెలుపుకు మరియు మంచి మెజారిటీ రావడానికి అప్పటి,ఇప్పటి అధ్యక్ష కార్యదర్శులు సోమశేఖర్ గౌడ్,ప్రతాప్ కుమార్ రెడ్డి కృషి ఎంతో ఉందని,అందువలనే రెండవసారి పార్టీ పగ్గాలు చేపట్టారని పలువురు అన్నారు.అలాగే పార్టీకి సీనియర్లుగా ఉన్న ప్రసాద్ నాయుడు మరియు భాస్కర్ రెడ్డి




కొన్ని క్లిష్టమైన సమస్యలను చాకచక్యంగా పరిష్కరిస్తారని ఎమ్మెల్యే గుర్తించి,ఆ నాయకుల పేర్లు సూచించారని తెలుస్తోంది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యర్థులను ఢీ కొనడానికి సమర్థవంతంమైన సారథులను సిద్ధం చేస్తున్నారని అనుకోవచ్చా? ఏమో రానున్న సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఎన్నికల్లో నాయకుల సత్తా చూడాలి.

## జాతీయ కౌశల్ ప్రతిభా అన్వేషణ పోటీలలో కేవీపీ పురం విద్యార్థుల హవా

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , నవంబర్ 13 :**2025-26 విద్యా సంవత్సరం జాతీయస్థాయి కౌశల్ ప్రతిభా అన్వేషణ పోటీలలో కెవిబి పురం విద్యార్థులు

కే. వైభవ్, ఎనిమిదో తరగతి, కే ప్రజ్వల్ రాజ్, 9వ తరగతి,టీ. జగన్, పదవ తరగతి విద్యార్థులు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు. స్టేట్ లెవెల్ పోటీలు జాతీయ వేదిక భారతీయ విజ్ఞాన సమ్మేళన్ తిరుపతిలో జరగనున్నాయి. ఇది మన విద్యార్థులకి ప్రతిభాపాటవాల ను నిరూపించుకోటానికి ఒక చక్కటి వేదిక

క్విజ్, రీల్స్ కాంపిటీషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించారు. కేవీబి పురం ఉన్నత పాఠశాల విద్యార్థులు క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో సైన్సు, గణితములకు సంబంధించిన అనేక అంశాలను పరీక్షించారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉత్తీర్ణులు అయ్యారు. వారికి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు కూనాటి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా అన్ని పోటీ పరీక్షల్లో ముందుండి జాతీయ స్థాయిలో రాణించి అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్య సుబ్రహ్మణ్యం, నాగరాజు, బాబు, కృష్ణ, భువన్, ప్రకాష్, విజయభాస్కర్ మరియు విజయ పాల్గొన్నారు.






## నేడు పెళ్లకూరులో ప్రజా సమస్యల కోసం ప్రజా దర్బార్

" ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ "



**పెళ్ళకూరు,పెన్ పవర్, నవంబర్ 13** ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా నేడు పెళ్లకూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో జరుగనున్న

ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల పరిధిలో ఉన్న ప్రజానీకం వారి సమస్యలను అర్జీల రూపంలో సమర్పించాలని సూచించారు. ఎవరికి వారుగా వినతులను నేరుగా ఎమ్మెల్యే కి విన్నవించి పరిష్కరించే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

పెళ్లకూరు మండల ప్రజలకు తెలియజేశారు. ఉదయం 10:30 నిమిషాలకు ప్రజా దర్బార్ కార్యక్రమంసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , నవంబర్ 13 :** స్థానిక శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు 32 వ వార్డు లోని కాలవలు మరియు రోడ్ల నిర్మాణం కొరకు ఏరియల్ సర్వే నిర్వహించినారు, సర్వేలో మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు మరియు టిడిపి నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ పోలూరు శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ పాలపర్తి యశ్వంత్, బూత్ కన్వీనర్ షేక్ షాబుద్దీన్, వార్డు అధ్యక్షుడు పాశం ముని రాజా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలే: బొజ్జల






**శ్రీకాళహస్తి,పెన్ పవర్ , అంబర్ 13 :**శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో గురువారం పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పట్టణ అధ్యక్షుడిగా విజయకుమార్, మైనార్టీ అధ్యక్షుడిగా కరీం, తొట్టంబేడు మండల అధ్యక్షుడిగా మునిరాజు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలే పునాది అని ఎమ్మెల్యే అన్నారు.

## ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీపతి బాబును సన్మానించిన మాజీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు



**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 13** తెలుగుదేశం పార్టీలో గత 30 ఏళ్లుగా కార్యకర్త నుండి, నాయకుడిగా పార్టీలో పని చేసినందుకు గుర్తుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన శ్రీపతి బాబుకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులుగా సోమవారం ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో నాయుడుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దార్ల. మోహన్ పదవిని అలంకరించిన శ్రీపతి బాబును శాలువా కప్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి, ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అధ్యక్షతన ప్రమాణ స్వీకారం




**గూడూరు, పెన్ పవర్,నవంబర్,13:**గూడూరు క్యాంప్ కార్యాల యంలో మండలం, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీ కన్వీనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, కన్వీనర్లకు పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవా ధ్యేయాలు వివరించారు.ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ప్రమాణ స్వీకారం నిర్వహించి, పార్టీ బలోపేతం కోసం ప్రతీ కన్వీనర్ గ్రామ స్థాయిలో ప్రజలతో సమీపంగా ఉండాలని సూచించారు.

ప్రమాణ స్వీకారం అనంతరం నాయకులు పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం కట్టుబడి పనిచేయాలని సంకల్పించారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును నరసింహ యాదవ్ చేతుల మీదుగా కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన రమణయ్య కి అందజేశారు.ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం అందించబడుతోందని తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందజేయడానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం




**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 13,**శాఖా గ్రంథాలయంలో నవంబరు 14 శుక్రవారం నుండి 20 వరకు జరిగే 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయని స్థానిక గ్రంథాలయ అధికారి హేమకుమార్ తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి ఇక్కడున్నటువంటి అనేక పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించడమే ముఖ్య లక్ష్యంగా ఉండాలని తెలిపారు.ఈ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన,గ్రంథాల ఉద్యమ పితామహులను స్మరించుకోవడం,కవి సమ్మేళనం.విద్యార్థులు చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు, మహిళా దినోత్సవం, డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన మొదలైన కార్యక్రమాలు.ఈ వారోత్సవాలలో విద్యార్థులు పాల్గొనాలని గ్రంథాలయ అధికారి తెలిపారు

## ప్రజల సమస్యలే ప్రాధాన్యం - నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్



**గూడూరు, పెన్ పవర్,నవంబర్,13:**కోట పట్టణంలోని కాలువ గట్టు కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ వెంటనే చర్యలు తీసుకున్నారు. షేక్ జలిల్ అహ్మద్, మీజూరు మల్లికార్జున రావు లు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు రూ.3 లక్షల వ్యయంతో కొత్త బోరు పాయింట్, పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయి.

నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, షేక్ జలిల్ అహ్మద్ లు బోరు పనులకు శంకుస్థాపన చేశారు. వారం రోజుల్లో 100 అడుగుల లోతులో మంచి నీళ్లు లభించడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. కొత్త మోటార్, పైపులైన్ ఏర్పాటుతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ప్రజలు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ అధ్యక్షతన నిరసన ర్యాలీ




గూడూరు, పెన్ పవర్,నవంబర్,13:రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గూడూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు.ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ మాట్లాడుతూ,"విలువలతో కూడిన హుందా రాజకీయాలు నడుపుతూ, కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూ, జననేత జగనన్న చూపిన మార్గంలో ముందుకు సాగుదాం. ప్రజల మన్ననలు పొందుతూ పార్టీని మరింత బలోపేతం చేద్దాం," అని అన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను: ప్రారంభించిన కలెక్టర్ వినోద్ కుమార్

ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ





బాపట్ల, జిల్లాలోని నియోజక వర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణ లో బాపట్ల నియోజ కవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసన సభ్యులువేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ కేంద్రాలలో శాసన సభ్యులకు కార్యాల యాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాలలో శాసనస భ్యులు అధికారులతో సమావేశాలు నిర్వ హించుకోవచ్చునని ఆయన అన్నారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రజలను కలుసుకొని మాట్లాడు కోవడానికి వారి సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యం మంచి వాతా వరణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడవితక్కెళ్లపాడులోని నివాసితులు ఎదుర్కొంటున్న త్రాగునీరు, సమస్యలు శాశ్వత పరిష్కారము.కమిషనర్ పులి శ్రీనివాసులు...

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 13.**

గుంటూరు నగరపాలక సంస్థ అడవితక్కెళ్లపాడులోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో నివాసితులు ఎదుర్కొంటున్న త్రాగునీరు, పారిశుధ్య సమస్యలను వారం రోజుల కాలపరిమితితో శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ రాజీవ్ గృహకల్ప సముదాయాన్ని, పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను, విద్యా నగర్, అంకిరెడ్డిపాలెంల్లో అభివృద్ధి పనులను ప్రత్యక్ష్యంగా పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెళ్లపాడు రాజీవ్ గృహకల్ప సముదాయాల్లో త్రాగునీటిని ట్యాంక్ కి ఎక్కించి, ప్లాట్ లకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. ట్యాంక్ కి ఎక్కించేప్పుడు ఎవరైనా నేరుగా పైప్ లైన్ కి అనధికారికంగా కనెక్షన్ తీసుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి బ్లాక్ లో నివాసితులకు త్రాగునీటి సరఫరా నిర్వహణపై వివరాలు తెలిపి ఒకరికి భాధ్యత అప్పగించాలన్నారు. కామన్ సెప్టిక్ ట్యాంక్ ని కూడా శుభ్రం చేయించాలన్నారు. అలాగే బ్లాక్ ల మధ్యలో వ్యర్ధాలు వేయడం వలన



స్థానికంగా ఉండే వారికే దుర్వాసన, వ్యాధుల వ్యాప్తి జరిగే ప్రమాదం ఉందని, ప్రస్తుతం వ్యర్ధాలను ప్రజారోగ్య విభాగ అధికారులు శుభ్రం చేయిస్తారని, ఎవరైనా వ్యర్ధాలు వేస్తె వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో రోడ్ల ఏర్పాటుకు టెండర్ పొంది, అసంపూర్తిగా చేపట్టిన కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి, పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఏఈ, డిఈఈలను ఆదేశించారు. అంకిరెడ్డిపాలెం,



విద్యా నగర్ ల్లో అభివృద్ధి పనులను తనిఖీ చేసి, పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు చెల్లింపు నిలిపివేస్తామన్నారు. ప్రతి పని జరిగే సమయంలోనే క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ దృష్టికి తీసుకెళ్లి రికార్డ్ చేయాలని ఆదేశించారు.

పర్యటనలో కార్పోరేటర్ బి.స్మిత పద్మజ, డిఈఈలు రమేష్ బాబు, సతీష్ కుమార్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## "సర్దార్ సేవలు చిరస్మరణీయం" కలెక్టర్ డా. వి వినోద్ కుమార్





### ఘనంగా బాపట్ల సర్దార్150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర


**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 13**

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం అని కలెక్టర్ డా. వి వినోద్ కుమార్ అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు గురువారం బాపట్ల లో సర్దార్ఏ150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర కలెక్టర్ ఊపి ర్యాలీని ప్రారంభించగా స్థానిక మునిసిపల్ హై స్కూల్ క్రీడా మైదానం వరకు పెద్ద ఎత్తున సాగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ పోతుల సునీత, బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, డి.ఆర్.ఓ జి. గంగాధర్ గౌడ్, బాపట్ల మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల మండల తహసీల్దార్ సలీమా, మేరా యువ భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి, బి.జె.పి జిల్లా అధ్యక్షుడు కె. బంగారు బాబు, బి.జె.పి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. రామకృష్ణ తదితర అతిధులు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించడంతో కారక్రమం ప్రారంభమైంది. కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ దేశ సమైక్యతా కోసం ధృడంగా నిలబడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన సమైక్య భారత్ నిర్మాతగా నిలిచిపోయారు అని అన్నారు. కలెక్టర్ డా. వి వినోద్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. బి.జె.పి జిల్లా అధ్యక్షుడు కె. బంగారు బాబు మాట్లాడుతూ వ్యక్తిగత ప్రాంతీయ ప్రయోజనాల కంటే దేశ సమైక్యతా గొప్పదని చాటి చెప్పిన సర్దార్ పటేల్ దార్శనికత గొప్పది అన్నారు. మేరా యువ భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ 150 యూనిటీ మార్చ్ మై భారత్ గుంటూరు మరియు జిల్లా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ ఐక్యత పాదయాత్రలో ఐ %ఊ% పి ఆర్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. వెంకట రమణ, బి.జె.పి బాపట్ల

పి.ఓ.సి., ఎన్. శివనారాయణ గారు, రేపల్లె, పి.ఓ.సి.మత్తి భాస్కరరావు, జిల్లా సైన్స్ అధికారి ఎం. సాధిక్, బాపట్ల జిల్లా ఎన్.ఎస్.ఎస్ నోడ్ల్ ఆఫీసర్ జి. కళ్యాణి, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ అధికారి నిరంజన్, కె.వి. రామకృష్ణ, బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ అధికారి, కె. కృష్ణ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి , ఆద్యంతం కోలాహలం గా ప్లకార్డ ప్రదర్శన తో జరిగిన ఈ యూనిటీ మార్చ్ లో యువత విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా నినాదాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమం లో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద ఆత్మ నిర్భర్ భారత్ ప్రతిజ్ఞ చేశారు

## ప్రతి రైతు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధంగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు.



పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 13

బుధవారం,బాపట్ల మండలం ముత్తాయపాలెంలోని లోటస్ పాండ్ రిసార్ట్ నందు రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ పై నిర్వహిస్తున్న ఐదు రోజుల జిల్లాస్థాయి ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విభాగం వారు ఏర్పాటు చేసిన స్టాలు మరియు 9 సార్వత్రిక సూత్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేసే పద్ధతులను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవచ్చుని, మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చుని ఆయన అన్నారు. ప్రకృతి వ్యవసాయం 365 రోజులు ఉండటం వల్ల నిరంతరం డబ్బు సంపాదించవచ్చుని ఆయన అన్నారు. పెట్టుబడి తగ్గుతుందని, గ్రామాలు పచ్చదనాన్ని సంతరించుకుంటాయని, ప్రకృతి వ్యవసాయం వలన పంటలు తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటాయని ఆయన అన్నారు. సేంద్రీయ పద్ధతి ద్వారా కాకుండా సాధారణ పద్ధతిలో పంటలు వేసినట్లయితే అవి తుఫాను కారణంగా దెబ్బతింటాయని, ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా జిల్లాలో వ్యవసాయ పరంగా 370 కోట్లు నష్టం వాటిల్లిందని, అది ప్రభుత్వం పై భారం అని ఆయన అన్నారు. నష్టం జరగకుండా ఉన్నట్లయితే ఆ డబ్బుతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే కార్యక్రమాలకు ఉపయోగపడేదని ఆయన అన్నారు. సేంద్రీయ పద్ధతి వలన భూమి యొక్క నాణ్యత పెరుగుతుందని, ఎన్నో లాభాలు ఉన్నాయని, జిల్లాలోని రైతులందరూ సేంద్రీయ పద్ధతిలోనే



వ్యవసాయం చేయాలని ఆయన అన్నారు. జిల్లాలోని రైతులందరికీ సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధానం పై శిక్షణకు చాలా సమయం పడుతుందని ఆయన అన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మిగిలిన వారికి తెలిపేందుకు ఒక రోల్ మోడల్ గా ఉండాలని ఆయన అన్నారు. అందరిని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయుటకు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని మరియు ప్రకృతి వ్యవసాయం వివిధ పంటలలో పురుగులు, తెగుళ్ల నివారణ యాజమాన్య దీపిక ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్టర్ హుస్సేన్, జిల్లా ఇన్చార్జి వ్యవసాయాధికారి అన్నపూర్ణ మరియు బాపట్ల తహసిల్దార్ సలీమా మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేట సన్నిగండ్ల గ్రామంలో తెల్లవారుజాము నుంచి కార్ట్ న్ చర్చ్ ప్రారంభం సరైన పత్రాలు లేని 33 బైకులు స్వాధీనం

- గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం కోసమే ఇలాంటి కార్టర్ చర్చ్
- రానున్నరోజుల్లో పంచాయతీ ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి
- గురజాల డి.ఎస్.పి బిఎల్ఎన్ జగదీష్ విలేకరుల సమావేశంలో వెల్లడి





గురజాల డిఎస్పి బిఎల్ఎన్ జగదీష్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని పేటసనిగండ్ల గ్రామంలో తెల్లవారుజాము నుంచి కార్టన్ చర్చ్ నిర్వహించారు ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 33 బైకులు మరికొన్ని (గొడ్డలిలో కొడవళ్లు చిన్న కత్తులు) కొన్ని వెపన్స్ స్వాధీనం చేసుకున్నారు... ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న పంచాయతి ఎంపీటీసీ ఎలక్షన్స్ దృశ్యా సమస్యాత్మక గ్రామాల్లో గౌరవ రాష్ట్ర జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్ట న్ చర్చ్ నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామంలో ఎటువంటి గొడవలు హింసాత్మక సంఘటనలు లేకుండా జరగకుండా ఇలాంటి ముందస్తు చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా యువత ఇటువంటి చెడు వ్యాసాధనాలకి బెట్టింగులకి అలవాటు పడకుండా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని ఆయన తెలిపారు. అందులో భాగంగా సరైన పత్రాలు లేని 33 బైకులు స్వాధీనం చేసుకున్నామని రైతులు వారి తాలూకా సరేనా ఆధారాలు పత్రాలు చూపించి తమ వస్తువులు తమ వద్దకు వచ్చి నిర్భయంగా తీసుకెళ్లవచ్చుని గ్రామాల్లో ప్రశాంతత వాతావరణ దీని లక్ష్యం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్ట న్ చర్చ్ లో భాగంగా రూరల్ పరిధిలోని హెూంగార్డ్స్ కానిస్టేబుల్స్ మరియు ఎస్ఐలు సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## 14 నుండి 20 వరకు 58 వ గ్రంధాలయ వారోత్సవాలు

**పెన్ పవర్, నవంబర్ 13, సంతమాగులూరు:** మండలం కేంద్రమైన సంతమాగులూరు లోని గ్రంధాలయం నందు 14 వ తేదీ శుక్రవారం నుండి 20వ తేదీ గురువారం వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడును అని గ్రంథపాలకుడు బాదం విజయ భాస్కర రెడ్డి తెలిపారు. ఈ వారోత్సవాల లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి 20 వ తేదీన ముగింపు కార్యక్రమం లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.

## ఏపీలోనూ ఉగ్రలింక్ లు



**విజయవాడ, నవంబర్ 14, పెన్ పవర్:** ఢిల్లీలోని రెడ్ ఫోర్ట్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన వివరాలతో పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద సానుభూతిపరులను పట్టుకుంటోంది. బుధవారంఆంధ్రప్రదేశ్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ విస్తృత సోదాలు చేపట్టింది. గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉగ్ర మూలాలు, రాడికలైజేషన్ నెట్‌వర్క్‌లపై అనుమానంతో అధికారులు దాడులు చేశారు. 5మందిని డిటేన్ చేసి, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, రాడికల్ మెటీరియల్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఏపీలో –కొరసాన్ మూలాలు బయటపడ్డాయి. ఢిల్లీ పేలుడుకు ఏపీ లింక్ ఉందా అనే అనుమానంతో జాతీయదర్యాప్తు సంస్థ ఆదిశగా విచారణ చేస్తోంది. రాష్ట్ర పోలీస్, %ఙూ%లతో కలిసి ఈ ఆపరేషన్ జరుగుతోందిఢిల్లీ హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన స్పెషల్ టీమ్‌లు మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఏపీలోనిమూడు కీలక ప్రాంతాల్లో సోదాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. గుంటూరులో అహ్మద్ అలీ అనే యువకుడి ఇంటిపై దాడి చేసి, %×ూ×ూ% ప్రచార మెటీరియల్, టెలిగ్రామ్ చాట్ లాగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అతన్నిడిటేన్ చేసి, విచారణ చేస్తున్నారు. గతంలో ఈ యువకుడు రాడికలైజేషన్ గ్రూపుల్లో చాట్‌లు చేసినట్టు తేలింది. విజయనగరం మదరసాలో మూలాలు ఉన్నాయనే ఇంటెలిజెన్స్ ఆధారంతో జాతీయ దర్యాప్తు సంస్థటీమ్‌సోదాలు చేసింది. ముగ్గుర్ని డిటేన్ చేశారు. విశాఖపట్నం మధురవాడ, మునసవాడలో రెండు ఇళ్లలో దాడులు చేశారు. ఇద్దరు బ్రోకర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరు రాడికలైజ్డ్ యువకులను రిక్రూట్ చేసి, ఢిల్లీపేలుడుకు లాజిస్టిక్ సపోర్ట్ ఇచ్చినట్టు అనుమానం. గత నెలలో ఏపీలోని విజయనగరంలో కాన్స్పిరసీ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఇక్కడ ఇద్దరు మౌల్వీలు ఆన్‌లైన్ రాడికలైజేషన్ చేసి,యువకులను రిక్రూట్ చేసినట్టు తేలింది. గుంటూరు, విశాఖలో కూడా మూలాలు బయటపడినందున విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ డీజీపీ ఆదేశాల మేరకు బాంబ్ స్క్వాడ్‌లు, %ఙూ% టీమ్‌లు విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి ముఖ్య నగరాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. పబ్లిక్‌కు "సస్పిషియస్ ఆబ్జెక్టులు కనిపిస్తే 100 డయల్ చేయండి" అని సూచించారు. రాడికలైజేషన్ గ్రూపులు, ఫండింగ్ సోర్సెస్‌పైఎన్ఐఏ దృష్టి పెట్టింది.

## 2025లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ 3 రోజుల్లో పూర్తి చేయాలి..కమిషనర్ పులి శ్రీనివాసులు.






పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 13.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2025లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ 3 రోజుల్లో పూర్తి చేయాలని గుంటూరు తూర్పు 95 నియోజకవర్గ ఈఆర్ఓ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బిఎల్ఓలు, సూపర్వైజర్లను ఆదేశించారు. గురువారం కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ పై గుంటూరు పశ్చిమ (94), తూర్పు (95) నియోజకవర్గాల బిఎల్ఓలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శిక్షణా కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2002 అనంతరం ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జరుగుతుందన్నారు. బిఎల్ఓలు 2002 ఓటర్ జాబితాలోని ఓటర్లలో ప్రస్తుతం ఉన్న ఓటర్లతో, ప్రోజన్సీ(సంతతి) మ్యాపింగ్ కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి బిఎల్ఓ తమకు కేటాయించిన ప్రాంతాల్లో మ్యాపింగ్ ని వేగంగా చేయాలన్నారు. మ్యాపింగ్ ఖచితత్వంగా, జాప్యం లేకుండా జరిగేలా సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. మ్యాపింగ్ పట్ల ఎన్నికల సంఘం అధిక ప్రాధ్యానతగా ఉన్నందున బిఎల్ఓలకు సెలవులు మంజూరు చేయవద్దని, ఎక్కడైనా బూత్ లకు బిఎల్ఓలు లేకుంటే గురువారం సాయంత్రానికి సమీపంలోని వారికి ఇంచార్జి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఎలక్షన్ సెల్ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ (94) నియోజకవర్గ ఈఆర్ఓ, నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏఈఆర్ఓలు బి..శ్రీనివాసరావు, రాంబాబు, సూరజ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## బుట్టా రేణుకాకు కష్టకాలమేనా

**కర్నూలు, నవంబర్ 13, పెన్ పవర్::**మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుకను ఎమ్మిగనూరు ఇన్ ఛార్జి నుంచి తప్పించి వైసీపీ నాయకత్వం పెద్ద తప్పు చేసిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అక్కడ ఆమెను కొనసాగించకుండా కర్నూలు పార్లమెంటు ఇన్ ఛార్జిగా నియమించడంతో బుట్టా రేణుక సామాజికవర్గం ఫ్యాన్ పార్టీకి రివర్స్ అయ్యే అవకాశాలున్నాయంటున్నారు. 2014లో వైసీపీ నుంచి బుట్టా రేణుక కర్నూలు పార్లమెంటు సభ్యురాలిగా గెలిచారు. అయితే అప్పట్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో ఆమె పార్టీ మారారు. టీడీపీలోకి వెళ్లినా ఆమెకు సరైన ప్రాధాన్యత లభించకపోవడంతో తిరిగి వైసీపీ చెంతకు చేరారు. మొన్నటి ఎన్నికల్లో బుట్టా రేణుకకు ఎమ్మిగనూరు అసెంబ్లీ టిక్కెట్ ను జగన్ ఇచ్చారు.అయితే మొన్నటి కూటమి గాలిలో బుట్టా రేణుక కూడా ఓటమి పాలయ్యారు. అయితే ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లాలో ఎక్కువగా బుట్టా రేణుక సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఎమ్మిగనూరు నుంచి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలని బుట్టా రేణుక అక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీకి అనుకూలంగా మారుతుందని, అన్నీ అనుకున్నట్లు జరిగితే తాను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కావచ్చని బుట్టా రేణుక నిన్న మొన్నటి వరకూ భావించారు. కానీ ఒక్కసారిగా పార్టీ నాయకత్వం ఆమెను అక్కడి నుంచి తప్పించి కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియమించడంతో ఆమె నిరాశకు గురయ్యారు. ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి వర్గానికి, బుట్టా రేణుకకు మధ్య గ్యాప్ పెరగడంతోనే వైసీపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ సామాజికవర్గం కోణంలో అది పార్టీకి ఇబ్బంది తెచ్చిపెడుతుందని భావిస్తున్నారు. ఎమ్మిగనూరు వైసీపీ ఇన్ ఛార్జిగా చెన్నకేశరెడ్డి కుమారుడు రాజీవ్ రెడ్డిని
నియమించడం పట్ల కూడా రేణుక వర్గంలో అసంతృప్తి తలెత్తిందంటున్నారు. ఇద్దరినీ చెరోచోటికి పంపామని, అంతా సెట్ అయినట్లేనని పార్టీ నాయకత్వం భావిస్తున్నా భవిష్యత్ లో మాత్రం రాజకీయంగా ఇబ్బందులేనన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మరి వైసీపీ నాయకత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం కర్నూలు జిల్లాపై కూడా పడే అవకాశం లేకపోలేదంటున్నారు. బీసీలకు అన్యాయం జరిగిందన్న భావన వ్యక్తమవుతుంది. బుట్టారేణుక ప్రస్తుతం సైలెంట్ గా ఉన్నప్పటికీ ఎన్నికల నాటికి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# వైసీపీని కార్నర్ చేస్తున్న జనసేనాని





**విజయవాడ, నవంబర్ 13, పెన్ పవర్:**
ఏపీలో ఆ మూడు పార్టీలు కలవడానికి..పవర్‌లోకి రావడానికి..కూటమి లాంగ్ లీవ్ స్లోగన్ బలంగా వినపడానికి ఆయనే కారణం. జనం మెచ్చిన నేతగా..హైందవ సేనానిగా..మీరా మీరా మీసం తెప్పే భగత్‌సింగ్‌లాగా..ఏపీ పాలిటిక్స్‌లో నిత్యం ఓ వెలుగు వెలుగుతున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆయన ఏం మాట్లాడిన..ఏ అంశం మీద రియాక్ట్ అయిన చర్చనీయాంశమే. లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్‌పై పవన్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.శ్రీవారి లడ్డూ కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి సంబంధించిందన్న పవన్..దర్యాప్తులో బయటపడుతున్న అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ అనేది హిందూ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తుందని..సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిందే అంటూ మరోసారి వాయిస్ రేజ్ చేశారు. తిరుపతి లడ్డూ కేవలం తీపి పదార్థం కాదని..అది ఒక భక్తి భావన, ఆధ్యాత్మిక భావోద్వేగం అంటూ సెన్సేషనల్ ట్వీట్ చేశారు. లడ్డూ కానీ తిరుమల పవిత్రతను కానీ కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పవన్.తిరుమల లడ్డూ ఇష్యూపై దర్యాప్తు స్పీడప్ అయింది. కీలక వ్యక్తుల దర్యాప్తు వేళ..పవన్ ట్వీట్ చేయడం సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. అయితే తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్ అందరి వేళ్లు..అప్పటి ప్రభుత్వంపై, గత టీడీపీ పాలకులవైపే చూపిస్తున్నాయి. ఓవైపు సిట్ టీమ్ దర్యాప్తు డిటేయిల్స్..న్యూస్ హెడ్‌లైన్‌గా మారగా..వైసీసీ కార్నర్ అవుతోంది. ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డి విచారణకు హాజరవగా..టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నుంచి పిలుపురావడం కలకలం రేపుతోంది.సేమ్‌టైమ్ ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి వాంగ్మూలం ఇచ్చారన్న ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో పవన్ రియాక్ట్ అవడం అంటే..గత ప్రభుత్వంపై మరోసారి అటాక్‌కు దిగినట్లేనన్న టాక్ వినిపిస్తోంది.

హిందుత్వ ఎజెండాతోనే పవన్ ట్వీట్ చేసినా..అది పూర్తిగా వైసీపీ తీరును ఎండగట్టేలా..హిందువుల మనసు గెలుచుకునేలా ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మరోవైపు ఇప్పటికే వరుస కేసులు, నేతల అరెస్టులతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. లేటెస్ట్‌గా నకిలీ లిక్కర్ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. ఇక తర్వాత ఎవరు అనే చర్చ మొదలైంది. అయితే ఈసారి వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరును ప్రస్తావిస్తున్నారు కూటమి నేతలు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డిని గట్టిగానే టార్గెట్ చేశారన్న ప్రచారం సాగుతోంది.చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవీ భూముల ఫొటోలను తీసినట్లు మొన్న క్యాబినెట్ భేటీలో చెప్పుకొచ్చారు. పెద్దిరెడ్డి లెక్కలన్నీ తీస్తున్నామని కూడా పవన్ అన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కల్యాణ్ ఎవరిపై వ్యక్తిగతంగా టార్గెట్ చేయరు. కానీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెద్దిరెడ్డిని నిన్ను వదలా అంటున్నారు.నిజానికి పెద్దిరెడ్డి, చంద్రబాబుకు మధ్య ఏళ్ల నాటి వైరం ఉందంటారు. కానీ సీబీఎన్ రాజకీయ ప్రత్యర్థిపై పవన్ ఫోకస్ పెట్టడం చర్చనీయాంశంగా మారుతోంది. 2024 ఎన్నికల్లో పిఠాపురంలో పవన్‌ను ఓడించేందుకు పెద్దిరెడ్డి ఫ్యామిలీ..ఎస్పెషల్‌గా ఎంపీ మిథున్ రెడ్డి ప్రయత్నం చేశారని గుర్తు చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో కూడా పవన్ మిథున్‌రెడ్డి పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత పవన్ గెలిచారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఏరి కోరి అటవీ శాఖను తీసుకున్నారు పవన్. పెద్దిరెడ్డి లెక్క తేల్చడానికి పవన్ అటవీశాఖను తీసుకున్నారన్న ప్రచారం కూడా ఉంది. ఆ ప్రచారానికి తగ్గట్టుగా ఇప్పుడు దూకుడు కనిపిస్తోంది. ఇలా ఆల్ రౌండర్‌గా టీమ్ కూటమిని ఎప్పుడూ లైమ్‌లైట్‌లో ఉంచుతున్నారు సేనాని. ఆయన దూకుడు..అంతకు మించి వ్యూహం..కూటమికి ఇంకెంత అడ్వాంటేజ్‌గా మారుతుందో చూడాలి మరి.

# కాపులప్పాడులో ఐటీ క్యాంపస్




**విశాఖపట్టణం, నవంబర్ 13, పెన్ పవర్:**
విశాఖపట్నంలోని కాపులుప్పాడలో మరో అత్యాధునిక ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ ఈ ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ సుమారు రూ. 115 కోట్లు పెట్టుబడి రానుంది. ఈ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 2 వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.ఈ కొత్త క్యాంపస్‌లో అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక విభాగాలపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం ఈ సంస్థకు ఎకరం రూ. కోటి చొప్పున, మొత్తం 4ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశ కార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.విశాఖలో 1.35 లక్షల కోట్లతో గూగుల్ కు చెందిన అనుబంధ సంస్థ
ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో ఇటీవల ఒప్పందం చేసుకుంది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికిముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశకార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలనుఅందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వంఆదేశాలు ఇచ్చింది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు

విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# విడుదల రజనీకి వరుస కష్టాలు



**గుంటూరు, నవంబర్ 14, పెన్ పవర్:**విడదల రజిని.. వైసీపీ హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన ఆమె. అప్పట్లో ఓ రేంజ్‌లో హవా నడిపించారు. చిలకలూరిపేటలో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన తర్వాత సీనియర్లను కాదని మంత్రిఅయిన ఈ మహిళా నేత..2024లో మరొక నియోజకవర్గం పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు.ఆ తర్వాత తిరిగి సొంత నియోజకవర్గం చిలకలూరిపేటకు వచ్చారు. అప్పటి నుంచి ఆమెకు అన్నీ సవాళ్లేఎదురవుతున్నాయి. ఓవైపు రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులను ఫేస్ చేస్తున్న ఆమె.. మరోవైపు కేసులు, అవినీతి ఆరోపణలు..ఒకదాని తర్వాత మరోక ఇష్యూతో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. సేమ్‌టైమ్‌మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఆమె ఫ్యామిలీ మెంబర్స్, తన పీఏలపై కూడా అలిగేషన్స్ ఎక్కువయ్యాయి.
విడదల రజిని గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి ఓడిన తర్వాత సొంత ఇంటిలో కుంపట్లు మొదలయ్యాయి. రజని మరిది గోపి, పీఏ రామకృష్ణ మీద అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చిలకలూరిపేటను
గోపిచూసుకుంటాడు అనే ప్రచారం జరిగింది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు నేపథ్యంలో కుంటుబం రెండుగా విడిపోయందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ఫ్యామిలీలో విభేదాలు, అవినీతి ఆరోపణలు, కేసుల సంగతి అలాఉంటే..రాజకీయంగా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఫేస్ చేస్తున్నారు విడదల రజిని. మొన్నటి వరకు వైసీపీలో ఉన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ టీడీపీలో చేరిపోయారు. అటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వర్గం..ఇటుమర్రి వర్గం..మరోవైపు పుల్లారావు ఇలా మూడు దిక్కుల నుంచి విడదలను పొలిటికల్‌గా కార్నర్ చేస్తున్నారట. అయితే చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలంటే ఆ ముగ్గుర్ని తట్టుకొని నిలబడే నేతేవరు లేరట. అందుకేవిడదల రజినినే కంటిన్యూ అవుతున్నారని అంటున్నారు.చిలకలూరిపేట అంటేనే కమ్మ సామాజిక వర్గం ఎక్కువ ఉండే సెగ్మెంట్. అలాంటి నియోజకవర్గంలో బీసీ మహిళా పోటీ చేసి గెలిచింది. కానీ సామాజిక వర్గాలపరంగా అక్కడా ఇప్పటికే చుక్కెదురే అవుతుంది. 2019 ఎన్నికల్లో తనని ఓడించేందుకు ప్రయత్నాలు జరిగాయని, మర్రి రాజశేఖర్, లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఓడించేందుకు ప్రయత్నం చేశారని గతంలోనే జగన్‌కుచెప్పుకున్నారు విడదల. ఇప్పుడా ఇద్దరు నేతలు టీడీపీలో ఉన్నారు.అయితే చిలకలూరిపేట ఇంచార్జ్‌గా ఉన్న మాజీ మంత్రి విడదల రజినిని రేపల్లెకు మారుస్తారనే ప్రచారం జరుగుతోంది. పేటలో రజినిపై క్యాడర్‌లోఅసంతృప్తి ఎక్కువగా ఉందని అంటున్నారు. వరుస ఇష్యూస్ నేపథ్యంలో రజినిని చిలకలూరిపేట నుంచి..రేపల్లెకు మారుస్తారంటూ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం రేపల్లె ఇంచార్జ్‌గా ఈవూరి గణేష్ ఉన్నారు.సీనియర్ నేత మోపిదేవి వెంకటరమణను కాదని గణేష్‌కు టికెట్ ఇస్తే, ఎన్నికల్లో ఓడిన తర్వాత ఆయన పార్టీని పెద్దగా పట్టించుకోవడం లేదట.దీంతో రజినిని రేపల్లెకు మార్చి చిలకలూరిపేటకు కొత్తవారిని తీసుకొస్తారనే
టాక్ వినిపిస్తోంది. పొన్నూరులో కూడా ప్రస్తుతం సరైన ఇంచార్జ్ లేరన్న వాదన వినిపిస్తోంది. దీంతో రజినిని అక్కడికి మార్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలుజరగనున్న నేపథ్యంలో ఇంచార్జ్‌ను మార్చాలని కొంతమంది వైసీపీ నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారట. దీంతో రజనిని మార్చి మరొక నియోజకవర్గంకు పంపుతారా లేక చిలకలూరిపేటకే పరిమితం చేస్తారా అనేది వేచిచూడాలి.

# కెప్టెన్సీ ఇస్తేనే రాజస్థాన్‌కు.. షరతు పెట్టిన రవీంద్ర జడేజా!

- ఐపీఎల్‌లో సంచలన ప్లేయర్ ట్రేడింగ్‌కు రంగం సిద్ధం
- చెన్నైకి సంజూ శాంసన్, రాజస్థాన్‌కు జడేజా, శామ్ కరన్
- రాజస్థాన్ కెప్టెన్సీ ఇస్తేనే డీల్‌కు ఒప్పుకుంటానన్న జడేజా
- ఇద్దరు స్టార్ ఆటగాళ్లను రూ.18 కోట్ల చొప్పున రిటైన్ చేసుకున్న ఫ్రాంచైజీలు
- 2008లో రాజస్థాన్‌తోనే ఐపీఎల్ అరంగేట్రం చేసిన జడేజా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ, ఆటగాళ్ల ట్రేడింగ్‌పై ఊహాగానాలు జోరందుకున్నాయి. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) మధ్య ఒక భారీ మార్పిడి ఒప్పందం జరగనుందనే వార్తలు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ డీల్‌లో భాగంగా రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్‌ను చెన్నైకి ఇచ్చి, అందుకు బదులుగా స్టార్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శామ్ కరన్‌లను రాజస్థాన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది.వివిధ నివేదికల ప్రకారం ఈ ట్రేడింగ్ దాదాపు ఖరారైనట్లే. అయితే, రాజస్థాన్ రాయల్స్‌కు తిరిగి వెళ్లేందుకు జడేజా ఒక కీలకమైన షరతు పెట్టినట్లు సమాచారం. జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తేనే ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ డీల్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన మరో రెండు, మూడు రోజుల్లో వెలువడే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు.సంజూ శాంసన్ దశాబ్ద కాలంగా రాజస్థాన్ రాయల్స్‌కు ముఖ్యమైన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఆ జట్టు తరఫున అత్యధిక పరుగులు (4027) చేసిన రికార్డు కూడా అతని పేరు మీదే ఉంది. అయితే, 2025 సీజన్ తర్వాత జట్టు మారాలని ఉందని సంజూ యాజమాన్యానికి తెలియజేయడంతో వారు ఇతర ఫ్రాంచైజీలతో ట్రేడింగ్ అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు. ఐపీఎల్ 2025 వేలానికి ముందు శాంసన్‌ను రాజస్థాన్ రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకుంది.మరోవైపు రవీంద్ర జడేజా 2012 నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌లో అంతర్భాగంగా ఉన్నాడు. సీఎస్‌కే గెలిచిన ఐదు టైటిళ్లలో మూడింటిలో అతను కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తర్వాత రెండో ప్రాధాన్య ఆటగాడిగా జడేజాను కూడా సీఎస్‌కే రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఇప్పటివరకు 254 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన జడేజా, 143 వికెట్లతో సీఎస్‌కే తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 2022లో జడేజాకు సీఎస్‌కే కెప్టెన్సీ అప్పగించినా, జట్టు పేలవ ప్రదర్శన కారణంగా మధ్యలోనే అతన్ని తొలగించి ధోనీకి తిరిగి పగ్గాలు అప్పగించారు.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, రవీంద్ర జడేజా తన ఐపీఎల్ కెరీర్‌ను 2008లో రాజస్థాన్ రాయల్స్‌తోనే ప్రారంభించాడు. ఆ ఏడాది రాజస్థాన్ టైటిల్ గెలిచిన జట్టులో జడేజా సభ్యుడిగా ఉన్నాడు. ఇప్పుడు మళ్లీ అదే జట్టుకు కెప్టెన్‌గా తిరిగి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# RCB నుంచి ఐదుగురు ఔట్.. స్టార్ పేసర్‌కు కూడా డిఫెండింగ్ ఛాంపియన్ గుడ్ బై..?





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆటగాళ్ల రిటెన్షన్ లిస్ట్ విడుదలకు బీసీసీఐ విధించిన డెడ్ లైన్ (నవంబర్ 15) సమీపిస్తుండటంతో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ కసరత్తు ముమ్మురం చేసింది. వచ్చే సీజన్ కోసం ఏ ఆటగాడిని జట్టులో కొనసాగించాలి.. ఎవరిని వదిలేయాలనే దానిపై సీరియస్?గా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఆర్సీబీ ఐదుగురు ఆటగాళ్లను విడుదల చేసే ఛాన్స్ ఉన్నట్లు క్రీడా వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. అంచనాల మేర రాణించకపోవడం, ఇతర కారణాలతో ఈ ఐదుగురు ప్లేయర్లను వేలానికి వదిలేసేందుకు ఆర్సీబీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరీ ఆర్సీబీ విడుదల చేయనున్న ఆ ఐదుగురు ఆటగాళ్లేవరో తెలుసుకుందాం.

జట్టులో కీలక పేస్ బౌలరైన యష్ దయాల్?ను ఆర్సీబీ వదిలేయాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. వేలంలో దయాల్‌ను రూ.5 కోట్లకు ఆర్సీబీ కొనుగోలు చేసింది. యాజమాన్యం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని దయాల్ నిలబెట్టుకున్నాడు. తన ప్రదర్శనతో ఆర్సీబీకి కొన్ని మ్యాచుల్లో విజయాలు అందించాడు. యశ్ దయాల్ ప్రదర్శనపై సంతృప్తిగానే ఉన్న ఆర్సీబీ.. ఇటీవల అతడిపై కేసులు నమోదు కావడంతో గుడ్ బై చెప్పాలని సమాచారం.

**లియామ్ లివింగ్‌స్టోన్:**

ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్?ను వేలంలో రూ. 8.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది ఆర్సీబీ. కానీ వెచ్చించిన ధరకు న్యాయం చేయడంలో లివింగ్‌స్టోన్ విఫలమయ్యాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో ఫెయిల్ కావడంతో లివింగ్ స్టోన్?ను వేలానికి ముందే విడుదల చేసే అవకాశం ఉంది.

**లుంగి ఎంగిడి:**

దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ లుంగీ ఎన్గిడి కూడా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నుంచి విడుదలయ్యే చాన్స్ ఉంది. గత వేలంలో కోటి రూపాయలకు ఎంగిడిని కొనుగోలు చేసింది ఆర్సీబీ. కానీ జట్టు కూర్పులో భాగంగా అతడికి ఎక్కువ మ్యాచులు ఆడే అవకాశం రాలేదు. గత సీజన్?లో ఎంగిడి కేవలం రెండు మ్యాచులు మాత్రమే ఆడి నాలుగు వికెట్లు పడగొట్టాడు.

**స్వప్నిల్ సింగ్:**

ఇండియన్ స్పిన్నర్ స్వప్నిల్ సింగ్?ను కూడా ఆర్సీబీ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. రూ.30 లక్షలకు సప్నిల్ సింగ్?ను ఆర్సీబీ కొనుగోలు చేయగా.. 2025 సీజన్ లో అతడికి ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. సీజన్ మొత్తం ఈ స్పిన్నర్ బెంచ్ కే పరిమితమయ్యాడు.

**రసిఖ్ దార్:**

యంగ్ ఇండియన్ ఫాస్ట్ బౌలర్ రసిఖ్ దార్ కూడా ఆర్సీబీ నుంచి విడుదల కావొచ్చు. గత సీజన్ లో ఆర్సీబీ తరుఫున రెండు మ్యాచులు ఆడిన యంగ్ బౌలర్ ఆశించిన మేర రాణించలేదు. రెండు మ్యాచుల్లో కేవలం ఒక వికెట్ మాత్రమే తీసి నిరాశపర్చాడు. దీంతో వచ్చే సీజన్ కోసం ఆర్సీబీ అతడిని కొనసాగించకపోవచ్చు.

# బాలయ్య 'అఖండ-2'.. అక్కడే తొలి అడుగు..

టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ.. అఖండ 2 తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమా.. డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ తాండవం సాంగ్ ప్రోమో ఓ రేంజ్ లో అలరించింది. మ్యూజిక్ లవర్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. సాంగ్ పై పెద్ద ఎత్తున ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది.అయితే అఖండ మూవీలోని సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో అందరినీ మంత్ర ముగ్ధులను చేసిన స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్.. ఇప్పుడు అఖండ 2తో మరోసారి అదరగొట్టేలా కనిపిస్తున్నారు. పవర్ ఫుల్, డివైన్ మోడ్ లో




అలరించనున్నట్లు తాండవం సాంగ్ ప్రోమో ద్వారా ఇప్పటికే అందరికీ క్లారిటీ వచ్చేసింది.తమన్ కంపోజ్ చేసిన ది తాండవం సాంగ్ ను దిగ్గజ గాయకులు శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ ఆలపించారు. ఏదేమైనా సాంగ్ కోసం ఇప్పుడు అంతా వెయిట్ చేస్తుండగా.. మరో రెండు రోజుల్లో పాట విడుదల అవ్వనుంది. ఈ నేపథ్యంలో తమన్ తాజాగా క్రేజీ అప్డేట్ ఇచ్చారు. స్పెషల్ మీడియా రిలీజ్ చేశారు. తాండవం సాంగ్ ఫైనల్ మిక్సింగ్ కంప్లీట్ అయిందని తెలిపిన తమన్.. పాట ఫుల్ పవర్ ఫుల్ గా ఉంటుందని అంచనాలు పెంచారు. అదిరిపోయే బీట్ తో అందరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు. అదే సమయంలో తాండవం సాంగ్ ను ముంబైలో రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. జుహులోని పీవీఆర్ మాల్ లో విడుదల చేయనున్నామని ప్రకటించారు.ఇద్దరు గొప్ప గాయకులు శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన తాండవం సాంగ్ ను వినేందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని తమన్ వీడియోలో తెలిపారు. అయితే పాన్ ఇండియా రేంజ్ లో విడుదల అవ్వనున్న అఖండ ది తాండవం మూవీ ప్రమోషన్స్ తొలి అడుగు నార్త్ లో పడనుందన్నమాట. ఫస్ట్ సింగిల్ మంచి రెస్పాన్స్ అందుకుని మేకర్స్ లో జోష్ నింపుతుందనే అంచనాలు ఉన్నాయి. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

**మోనాల్ గజ్జర్ యొక్క ఫ్యాషన్ స్టైల్‌లో మాస్టర్ క్లాస్**



**సోనమ్ బజ్వా తన గార్జియస్ స్టైల్‌తో తలలు పట్టుకుంది**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com